# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శుక్రవారం 16 ఆగష్టు 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 20




మూడు గంటల పాటు..
హైదరాబాద్ లో కుండపోత వర్షం


PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో..

## ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి
# భారత్ ఎదగాలి

ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్
తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారాలి
ప్రపంచం ఎదుగుదలలో భారత్‌ది ప్రత్యేక పాత్ర
వికసిత్ భారత్ 2047' నినాదం..
140 కోట్ల మంది ప్రజల కల
వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహం
దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు
అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట
అంతరిక్ష రంగంలో బలమైన శక్తిగా ఎదిగిన భారత్
వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్ల పెరుగుదల
నూతన నేర చట్టాలతో న్యాయానికే ప్రాధాన్యత
మహిళలపై అఘాయిత్యాలకు
పాల్పడితే కఠిన చర్యలు
ఎర్రకోట వేదికగా దేశ ప్రజలకు ప్రధాని మోడీ సందేశం
వరుసగా 11వ సారి జాతీయ పతాకావిష్కరణ

**ప్రధాని మోడీ మరో రికార్డు**

**అత్యధికంగా 96 నిముషాలపాటు ప్రసంగం**

హెల్త్‌కేర్ రంగంలో సిబ్బంది కొరత తీరుస్తాం

పదేళ్లలో దాదాపు లక్ష వరకూ మెడికల్ సీట్లు పెంచాం

ఎర్రకోట ప్రసంగంలో ప్రధాని మోడీ వెల్లడి







# మాట తప్పలేదు.. మడమ తిప్పలేదు

రైతన్నలకు రుణవిముక్తి
అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రూ.2 లక్షల వరకు మాఫీ చేయడం ద్వారా రైతులను రుణవిముక్తులను చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.
27 రోజుల్లోనే అన్నదాతల ఖాతాల్లో రూ.18 వేల కోట్ల జమ
సవాల్ చేసిన హరీశ్‌రావు రాజీనామా చేయాలి
లేదంటే అమరవీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాయాలి
2026 పంద్రాగస్టులోపు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేస్తాం
వైరా బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వైరా :అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రూ.2 లక్షల వరకు మాఫీ చేయడం ద్వారా రైతులను రుణవిముక్తులను చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వరంగల్ వేదికగా రైతులకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే బాధ్యత తమదేనని స్పష్టం చేశారు. 2026 పంద్రాగస్టులోపు సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి.. ఖమ్మం జిల్లాలోని ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. గురువారం సీతారామ ఎత్తిపోతల పథకం పంపుహౌస్‌లను ప్రారంభించిన అనంతరం ఖమ్మం జిల్లా వైరాలో 'సాగుకు జీవం-రైతుకు ఊతం' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగూడెం వద్ద సీతారామ ఎత్తిపోతల పంపుహౌస్‌ను ప్రారంభించిన అనంతరం గోదావరి జలాలకు వస్త్రాలు సమర్పిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల, ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేస్తామని తెలిపారు.



2లో

## సీతారామ ప్రాజెక్ట్ జాతికి
# అంకితం

సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరణ
బాగోతం బయటపడుతుందనే డిపిఆర్ ఇవ్వలేదు
ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్
పదేళ్లు అధికారంలో ఉన్నా
కెసిఆర్ ఖమ్మంను పట్టించుకోలేదు
సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంతో
సిఎం రేవంత్ రెడ్డి

కృష్ణా జలాలు రాక పోయినా ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్ళు అందే అవకాశం ఉంది. పొరుగున ఉన్న నల్గొండ జిల్లాతో నీటి పంచాయితీ లేకుండా గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లాలో ఆయకట్టుకు నీరు అందిస్తాం. హరీశ్ అభినందించక పోయినా ఫర్వాలేదు కానీ అవమానించేలా మాట్లాడొద్దు. రానున్న రోజుల్లో 80 శాతం పూర్తయిన ప్రాజెక్టులను మొదటి దశ ప్రాధాన్యంగా పూర్తి చేస్తాం' అని రేవంత్ తెలిపారు.

# తెలంగాణకు స్వేచ్ఛ కల్పించాం

ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం
ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపాం
రుణమాఫీతో రైతన్నల్లో ఆనందం కల్పించాం
త్వరలోనే రైతు భరోసా కూడా చేపడతాం
సన్న ధాన్యానికి 5వందల బోనస్ ప్రకటించాం
అందెశ్రీ జయజయహేను రాష్ట్ర గీతంగా ప్రకటించాం
సాంస్కృతిక పునరుజ్జీవానికి నాంది పలికాం
అప్పలకుప్పగా చేసిన రాష్ట్రాన్ని సరిదిద్దుతున్నాం
అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి..మోయలేని భారం కల్పించం
నెహ్రూ నుంచి రాజీవ్ వరకు అందరూ దేశాం కోసం కృషి
నెహ్రూ విధానాలే సస్య విప్లవానికి నాంది పలికాయి
గోల్కొండ కోట వేదికగా సిఎం రేవంత్ స్వాతంత్ర్య సందేశం



2లో

ఆర్థిక అవరోధాలు ఉన్నా ప్రతి ఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహాసంకల్పంతో రూపొందించిన అభయహస్తం హామీలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.. పంచవర్ష ప్రణాళికలు రచించి, ఈ దేశానికి వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధి అన్నవి రెండు కళ్లు అని నమ్మి ఆ దిశగా తొలి అడుగులు వేయించిన దార్శనికుడు పండిట్ నెహ్రూ, ఆయన ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను మనం ఈ రోజు ఆధునిక దేవాలయాలుగా పిలుచుకుంటున్నాం.




## రెండు ప్రమాదాల్లో ఐదుగురి దుర్మరణం

శంషాబాద్/ఆత్మకూర్: రంగారెడ్డి, గద్వాల జిల్లాల్లో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. కుటుంబ సమేతంగా దైవదర్శనం చేసుకొని తిరుగు ప్రయాణమైన వారిని కారు రూపంలో మృత్యువు వెంటాడింది. హైదరాబాద్‌లోని చిన్నగోల్కొండ ఫ్లైఓవర్‌పై గురువారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌సహా ముగ్గురు దుర్మరణం చెందారు. స్థానికుల వివరాల మేరకు.. వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన తెలుగు రాజేష్ కుటుంబసభ్యులు ప్రతి ఏడాది శ్రావణమాసం రెండవ గురువారం యాదాద్రి దర్శనానికి వెళతారు.

# అబద్ధం కూడా ఆత్మహత్య చేసుకుంటుంది

హైదరాబాద్: దిగజారుడు భాషలో నోటికొచ్చినట్లు బీఆర్ఎస్‌ను తిడితేనో, తెచ్చిపెట్టుకున్న ఆవేశంతో రంకెలు వేస్తేనో అబద్ధాలు నిజాలైపోవన్న విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు హితవు చెప్పారు. రుణమాఫీపై మాటతప్పి, తప్పును కప్పిపుచ్చుకునేందుకు సీఎం అవాకులుచెవాకులు పేలుతున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి స్థాయికి తగినట్టు ప్రవర్తించడం లేదనే విషయాన్ని రేవంత్ ప్రతి సందర్భంలోనూ నిరూపించుకుంటున్నారని హరీశ్‌రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ చరిత్రలో ఇంతగా దిగజారిన ముఖ్యమంత్రి ఇంకెవరూ లేరని విమర్శించారు. అబద్ధం కూడా సిగ్గుపడి మూసీలో దూకి ఆత్మహత్య చేసుకునేలా రేవంత్ ప్రవర్తన ఉందన్నారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టుకొని కూడా మాట మీద



నిలబడక పోగా, నిస్సిగ్గుగా బీఆర్ఎస్‌పై, తనపై విమర్శలకు దిగారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియా గాంధీ పుట్టిన రోజు కానుకగా డిసెంబర్ 9 నాటికి రూ.40 వేల కోట్ల రైతు రుణమాఫీ ఏకకాలంలో చేస్తానన్నది రేవంత్‌రెడ్డేనని పేర్కొన్నారు. తర్వాత అది నెరవేర్చలేక పార్లమెంట్ ఎన్నికల ముందు మరో నాటకానికి తెరలేపారని, ఆగస్టు 15 వరకు రూ.31 వేల కోట్లు మాఫీ చేస్తానని ఎన్నికల్లో ఊదరగొట్టి, ఇప్పుడు రూ.13 వేల కోట్లు కోత పెట్టారన్నారు. అయినా ఎవరూ నమ్మడం లేదని, ప్రతి ఊరి దేవుడి మీద రేవంత్ ప్రమాణాలు చేశారని చెప్పారు.మోసమే తన విధానం..'సోనియా మీద ఒట్టు పెట్టినా, దేవుళ్ల మీద ఒట్టు పెట్టినా అబద్ధమే నా లక్షణం. మోసమే నా విధానం. మాట తప్పడమే నా నైజం అనే విధంగా

రేవంత్ నిజస్వరూపాన్ని బట్టబయలు చేసుకున్నారు' అని హరీశ్‌రావు మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో మొదటి దఫాలో 35 లక్షల మంది రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తేనే దాదాపు రూ.17 వేల కోట్లు అయ్యిందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తే 22 లక్షల మంది రైతులే ఉంటారా, రూ.17,869 కోట్లు మాత్రమే అవుతాయా? అని ప్రశ్నించారు. ఈ ఒక్క విషయంతోనే ఈ రుణమాఫీ పచ్చి అబద్ధమని తేలిపోతోందన్నారు.

## రుణమాఫీ పేరుతో రైతులను
# మభ్యపెడుతున్న ప్రభుత్వం



మాఫీ జరగనందువల్లనే రాహుల్ రాష్ట్రానికి రాలేదు

అప్పుడు కరెంట్ పోతే వార్త..ఇప్పుడు కరెంట్ ఉంటే వార్త

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్: కాంగ్రెస్ సర్కార్ రూ.2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు ఆరోపించారు. రుణమాఫీ సంపూర్ణంగా చేయనందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రానికి రాలేదని విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు నుంచి ఎప్పుడైనా తీర్పు రావొచ్చని తెలిపారు. మైసూర్ బజ్జీలో మైసూర్ ఉండదనేది ఎంత వాస్తవమో, జాబ్ క్యాలెండర్లో జాబ్స్ ఉండయనేది అంతే నిజమని సెటైర్లు వేశారు. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ అబద్ధం చెప్పారని మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్‌కి త్వరలోనే ఉప ఎన్నిక వస్తుందని.. అక్కడి నుంచి బీఆర్ఎస్ నేత రాజయ్య గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం కావ్య, శ్రీహరిని ప్రజలు త్వరలోనే నిలదీస్తారని హెచ్చరించారు. 'ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావుపై హైకోర్టుకు

మిగతా 2లో

# ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత్ ఎదగాలి

న్యూఢిల్లీ: భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని, తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ను మార్చాలన్నదే లక్ష్యమని ప్రధాని మోదీ అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని తెలిపారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, 'వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కలల తీర్మానమని అన్నారు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని, వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహమని, వోకల్ ఫర్ లోకల్ నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పు తెచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట లో స్వాతంత్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.. భారీ సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పం తీసుకుందని, దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతి సాధించామని, యువతకు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తామని, భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా



ఆవిర్భావిస్తుందన్నారు. స్వయం సహాయక రంగాలకు ఇప్పటి వరకు రూ.9 లక్షల కోట్ల రుణాలు ఇచ్చామని, కోటి మంది మహిళలను లక్షాధికారులుగా మారుస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వికసిత్ భారత్ థీమ్ తో హర్ ఘర్ తిరంగా పేరుతో ఘనంగా స్వాతంత్య వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని, దేశం కోసం జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని, భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందని, శతాబ్దాల తరబడి దేశం
బానిసత్వంలో మగ్గిందని, స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40 కోట్ల మంది ప్రజలు పోరాడారని, ఇప్పుడు మన దేశ జనాభా 140 కోట్లకు చేరిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజల కలలను సాకారం చేయాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని అన్నారు. కొన్నేళ్లుగా విపత్తులు దేశాన్ని ఇబ్బందిపెట్టాయని.. ఈ సందర్భంగా విపత్తు బాధిత కుటుంబాలకు మోదీ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సర్జికల్ స్ట్రైక్స్‌ను దేశ ప్రజలు సగర్వంగా స్మరించుకుంటున్నారని, అభివృద్ధి బ్లూ ప్రింట్‌గా సంస్కరణలు తీసుకొస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. 'నేషన్ ఫస్ట్.. రాష్ట్ర హిత్ సుప్రీం' సంకల్పంతో ముందుకెళు తున్నామని, బ్యాంకింగ్ రంగంలో ఎన్నో సంస్కరణలు అమలుచేశామని చెప్పారు. భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ ప్రపంచంలోనే బలమైందని అన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా 15 కోట్ల మందికి లబ్ధి చేకూరుతుందని, భారత్‌లో చిరు ధాన్యాలు ప్రపంచంలో అందరికీ చేరాలని మోదీ ఆకాంక్షించారు.

అంతరిక్ష రంగంలో భారత్ బలమైన శక్తిగా ఎదిగిందని, వందల కొద్దీ స్టార్టప్‌లు వచ్చాయని, ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్లు ప్రయోగిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మరో 10 కోట్ల మంది మహిళలు.. కొత్తగా స్వయం సహాయక సంఘాల్లో చేరారన్నారు. మౌలిక సదుపాయాల్లో పెను మార్పులు తీసుకొచ్చామని, దేశ హితమే ప్రథమ ప్రాధాన్యమని ఆయన అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని, మన కలలు సాకారమయ్యే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. నూతన నేర చట్టాల్లో శిక్షల కంటే న్యాయానికే ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వ ప్రమేయం అతితక్కువగా ఉండేలా పౌర సేవలు ఉంటాయని, ఎగుమతుల్లో పురోగతితో ప్రపంచ ప్రగతిలో భారత్ పాత్ర పెరిగిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జీవన సౌలభ్యమే లక్ష్యంగా ప్రభుత్వ సేవలు అందాలని, ఒకప్పుడు సెల్‌ఫోన్లు దిగమతి చేసుకునే వాళ్లమని, ఇప్పుడు భారత్‌లోనే తయారు చేసుకుంటున్నామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. వైద్య విద్య కోసం లక్షలు ఖర్చుచేసి విదేశాలకు వెళు తున్నారని, విద్య కోసం విదేశాలకు వెళ్లే దుస్థితిని తప్పిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్లు రాబోతున్నాయని తెలిపారు. చంద్రయాన్ ప్రయోగం యువతలో శాస్త్రీయ ఆసక్తిని పెంచిందని, ప్రపంచానికి సేంద్రీయ ఆహారం అందించే స్థాయికి మన రైతులు చేరాలని ప్రధాని ఆకాంక్షించారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మోదీ స్పష్టం చేశారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే.. భయపడే పరిస్థితి తీసుకొస్తామన్నారు. ఇండియా 5ఉతోనే ఆగదని.. 6ఉపైనా అధ్యయనం కొనసాగుతోందని తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా భారత్‌ను తయారుచేస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# సీతారామ ప్రాజెక్ట్ జాతికి అంకితం

భద్రాద్రి కొత్తగూడెం: సీతారామ ప్రాజెక్ట్‌పై మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు బోగస్ మాటలు చెబుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగూడెంలోని సీతారామ ప్రాజెక్టుని మంత్రుల సమక్షంలో ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు.

అనంతరం సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. తొలి పంప్‌హౌస్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురంలో మూడో పంప్ హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్, హరీశ్‌రావు సీతారామ ప్రాజెక్టు డీపీఆరే ఇవ్వలేదని.. కమిషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదని రేవంత్ ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని సీఎం అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు నిధుల కోసం ఒత్తిడి చేస్తే నేను మిగతా జిల్లాల గురించి కూడా ఆలోచిస్తున్నా. ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా నిధుల కేటాయింపులో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం. కేసీఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నీళ్ళు ఇవ్వలేదు. కేసీఆర్, హరీష్ బోగస్ మాటలు చెబుతారు గనుక ఆ పార్టీ నేతలు నీళ్ళ కోసం ఆందోళన చేయలేదు. నాగార్జున సాగర్ నీళ్ళు రాకపోయినా గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టు కోసం వైరా లింక్ కెనాల్ చేపట్టాం. లింక్ కెనాల్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటపడి చేపించామని అన్నారు. మంత్రి తుమ్మలపై నమ్మకంతో నష్ట పరిహారం ఇవ్వక పోయినా లింక్ కెనాల్‌కు రైతులు భూములు ఇచ్చారు. హరీష్ రావు దూలంలాగా పెరిగారు కానీ బుద్ధి పెరగలేదు. రీ డిజైన్ పేరుతో ప్రాజెక్ట్ అంచనాలు పెంచారు. కమిషన్ల కోసం పంప్ మోటార్లు పెట్టారు. నాలుగేళ్లుగా పంప్ హౌస్ కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. ఆరు నెలలు రేయింబవళ్లు కష్టపడి పంప్ హౌస్‌లో నీరు పారేలా చేశాం. కృష్ణా జలాలు రాక పోయినా ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్ళు అందే అవకాశం ఉంది. పొరుగున ఉన్న నల్గొండ జిల్లాతో నీటి పంచాయితీ లేకుండా గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లాలో ఆయకట్టుకు నీరు అందిస్తాం. హరీశ్ అభినందించక పోయినా ఫర్వాలేదు కానీ అవమానించేలా మాట్లాడొద్దు. రానున్న రోజుల్లో 80 శాతం పూర్తయిన ప్రాజెక్టులను మొదటి దశ ప్రాధాన్యంగా పూర్తి చేస్తాం' అని రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తి కట్టడానికి కొత్త అప్పులు తేవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు సీఎం రేవంత్. ఖమ్మం జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చి ప్రాజెక్టులు పూర్తి చేశామన్నారు. బీఆర్ఎస్ నేతలు నాలుగేళ్లుగా సీతారామ ప్రాజెక్ట్ పంపులను ఆన్ చేయలేదన్నారు. తాము నీళ్లు చల్లుకోలేదు..గోదావరి తల్లి తమ మీద నీళ్లు చల్లిందన్నారు. నల్గొండ జిల్లాలోనూ అనేక ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు రేవంత్. పాలమూరు జిల్లాలోనూ పరిస్థితులు అలాగే ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను కేసీఆర్ కుటుంబం విధ్వంసం చేసిందన్నారు. 1500 కోట్లతో పూర్తి కావాల్సిన ఇందిరా సాగర్ ప్రాజెక్టును ..18వేల కోట్ల అంచనాకు పెంచారని చెప్పారు సీఎం రేవంత్. రూ. 7500 కోట్లు ఖర్చు చేసి చుక్కనీరు గుంట భూమికి ఇవ్వలేదని ధ్వజమెత్తారు. తమ మంత్రుల మధ్య ఎంతో పోటీ ఉందని.. అందుకే గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు పారించాలనే ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ప్రాజెక్టులను నాలుగు భాగాలుగా విభజించామన్నారు. 80 శాతం పెరిగి ..60శాతం, 4 శాతం,20 శాతం ప్రణాళిక ప్రకారం ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామన్నారు. గోదావరినీటిని కృష్ణా పరివాహక ప్రాంతాలకు తరలించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేతులు మీదుగా సీతారామ ప్రాజెక్ట్ 3వ పంప్ హౌస్ ను గురువారం ప్రారంభించారు. అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి.. ఉపముఖ్యమంత్రి భట్టిని ఆహ్వానించారు.ఆయన ప్రత్యేక పూజలు చేసి పంపి హౌస్‌ని ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురం దగ్గర మధ్యాహ్నం 12 గంటలకు

సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ 3 ని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క చేతులు మీదుగా ప్రారంభించారు. కాగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్ పూసుగూడెం దగ్గర రెండవ పంప్ హౌస్ ను ఈరోజు ప్రారంభించారు.సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు త్వరగా నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, హరిప్రియ నాయక్ నిరసనకు దిగారు. దీంతో వారిని పోలీసులు ముందుగానే అరెస్ట్ చేశారు. ఈ పథకం కింద 3.29 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు, 3.45 లక్షల ఎకరాల స్థిరీకరణ ఆయకట్టుకు నీరివ్వాలన్నది లక్ష్యం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జలయజ్ఞం కింద నాలుగు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించేందుకు రాజీవ్‌సాగర్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలను అప్పటి ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత పునరాకృతిలో భాగంగా నిర్మాణంలో ఉన్న రెండు ఎత్తిపోతల పథకాల స్థానంలో 'సీతారామ'కు గత భారాస ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2016 ఫిబ్రవరి 16న రూ.7,926 కోట్లతో దీనికి పరిపాలనా అనుమతి ఇచ్చింది. 2018లో ఈ అంచనా వ్యయం రూ.13,057.98 కోట్లకు పెరిగింది. ఇప్పటికే చేపట్టిన పనులకు పెరిగిన ధరలు, ఇంకా టెండర్లు పిలవాల్సిన డిస్ట్రిబ్యూటరీ పనులకు కలిపి సుమారు రూ.18,600 కోట్ల వ్యయమవుతుందని అంచనా. ఇప్పటి వరకు రూ.7,919.65 కోట్లు ఖర్చుచేయగా సుమారు మరో రూ.పదివేల కోట్లు వ్యయం చేయాల్సి ఉంటుంది.

# తెలంగాణకు స్వేచ్ఛ కల్పించాం

హైదరాబాద్: తెలంగాణలో గత పదేళ్లలో కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడంతో పాటు.. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ చిత్తశుద్ధితో పాలన సాగిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆరుగ్యారెంటీల్లో భాగంగా రైతులకు రుణమాఫీ చేశామని, అలాగే రైతుభరోసా కూడా త్వరలోనే అందచేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ సాధించుకొని దశాబ్ద కాలమైనా రాష్ట్ర గీతం లేని పరిస్థితి మొన్నటి వరకు ఉందని సీఎం రేవంత్ అన్నారు. ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ...' గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి ఆ లోటును భర్తీ చేశామని, తద్వారా సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాంది పలికామని వ్యాఖ్యానించారు. నేటి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఎందరో మహనీయుల త్యాగ ఫలం అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రేవంత్ పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలను సీఎం తిలకించారు. అంతకుముందు పరేగడ్ గ్రౌండ్‌లో అమరులకు నివాళి అర్పించారు. మా సిద్ధాంతం గాంధీ సిద్ధాంతం. మా వాదం గాంధేయవాదం. తెలంగాణ రాష్ట్ర పేరును సూచించే సంక్షిప్త అక్షరాల విషయంలో టిఎస్ స్థానంలోటిజిని ప్రభుత్వం పునరుద్ధరించింది. ఇది ప్రజల ఆకాంక్ష. మా ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విధ్వంసమై ఉంది. గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అప్పు దాదాపు 10 రెట్లు పెరిగింది. రాష్ట్ర ఆవిర్భావ సమయంలో రూ.75,577 కోట్లుగా ఉన్న అప్పు, గత ఏడాది డిసెంబరు నాటికి దాదాపు రూ.7 లక్షల కోట్లకు చేరింది. దీనిపై శ్వేతపత్రం కూడా విడుదల చేశాం. దయనీయ స్థితిలో ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచేందుకు ఆర్థిక పునరుజ్జీవనం అవసరం అని భావించాం. ఆ దిశగా రాష్ట్ర అప్పులను రీస్ట్రక్చర్ చేయించే



ప్రయత్నంలో ఉన్నాం. ఇటీవల అమెరికా పర్యటనలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశమయ్యాం. తక్కువ వడ్డీలతో రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చుకునే అంశంపై మా మధ్య సానుకూల చర్చలు జరిగాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను. గతంలో మాదిరిగా అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి... రాష్ట్ర ప్రజల నెత్తిన మోయలేని భారం మోపే పనులు మేం చేయబోం అని స్పష్టం చేశారు. ఆర్థిక అవరోధాలు ఉన్నా ప్రతి ఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహాసంకల్పంతో రూపొందించిన అభయహస్తం హామీలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.. పంచవర్ష ప్రణాళికలు రచించి, ఈ దేశానికి వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధి అన్నవి రెండు కళ్లు అని నమ్మి ఆ దిశగా తొలి అడుగులు వేయించిన దార్శనికుడు పండిట్ నెహ్రూ, ఆయన ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను మనం ఈ రోజు ఆధునిక దేవాలయాలుగా పిలుచు కుంటున్నాం. ఈ దేశంలో కోట్లాది ఎకరాలు పంటలతో పచ్చతోరణాన్ని కట్టుకున్నాయంటే దానికి కారణం నెహ్రూ ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులే. నాగార్జున సాగర్, శ్రీశైలం, భాక్రానంగల్, శ్రీరాంసాగర్ లాంటి ప్రాజెక్టులు నెహ్రూ ప్రారంభిస్తే... ఆ తర్వాత వాటిని పూర్తి చేసి, కోట్లాది మంది రైతుల పొలాలకు సాగు జలాలు పారించిన ఘనత స్వర్గీయ ఇందిరాగాంధీకి దక్కుతుంది. అంతేకాదు, పారిశ్రామికంగా బిహెచ్ఇఎల్, ఇసిఐఎల్, ఐడిపిఎల్, మిథాని వంటి ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలు ఆ స్వర్ణయుగంలో నెలకొల్పబడినవే. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం చేపట్టి అన్నిరంగాల సమగ్రాభివృద్ధికి కృషిచేసిన ఘనత నాటి ప్రభుత్వాలది. బడా పారిశ్రామిక వేత్తలకు మాత్రమే తెలిసిన బ్యాంకింగ్ వ్యవస్థను జాతీయాకరణతో గ్రామీణ ప్రజల చెంతకు చేర్చిన ఘనత, ప్రతి పౌరుడుకి బ్యాంకును అందుబాటులోకి తెచ్చిన గొప్పతనం ఆ నాటి దార్శనికుల వల్లనే జరిగింది. 1947 వరకూ ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకున్న మనదేశం, ఈ నాడు ప్రపంచంలో ఆహారధాన్యాలను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశాలలో ఒకటిగా ఎదగడానికి కారణం స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ ప్రవేశ పెట్టిన హరిత విప్లవమే. ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ప్రజల సామాజిక, ఆర్థిక పునరుజ్జీవనానికి గీటురాయిగా మారింది. స్వర్గీయ రాజీవ్ గాంధీ ప్రధానిగా దేశం టెలికమ్యూనికేషన్స్ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు. అంతరిక్ష, అణుశక్తి కార్యక్రమాల్లో స్వదేశీ పరిజ్ఞానాన్ని వినియోగించే అతికొద్ది దేశాల సరసన భారతదేశాన్ని ఆనాడే నిలుపగలిగారు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే అహింసనే ఆయుధంగా మలిచి చేసిన మహా సంగ్రామం మన స్వాతంత్ర్య పోరాటమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వరంగల్ డిక్లరేషన్ అమలులో భాగంగా రుణమాఫీ చేస్తున్నాం. రుణమాఫీ అసాధ్యమని కొందరు వక్రభాష్యం చెప్పారు.

## రుణమాఫీ పేరుతో రైతులను
# మభ్యపెడుతున్న ప్రభుత్వం

సుప్రీంకోర్టుకు వెళతాం. అసెంబ్లీ ఎన్నికల్లో 14 స్థానాల్లో స్వల్ప తేడాతో ఓడిపోయాం. నేతలు, కార్యకర్తలు బాధపడాల్సిన పనిలేదు, భయపడాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలను ప్రజలు నమ్మి మోసపోయారు. సీఎం రేవంత్ రెడ్డి 8 నెలల పాలనలో రాష్ట్రంలో కరెంట్ మాయమైంది. కేసీఆర్ పాలనలో కరెంట్ పోతే వార్త, రేవంత్ పాలనలో కరెంట్ ఉంటే వార్త. ఊసరవెల్లులు పాలన చేస్తే తొండలు, బల్లుల వల్ల కూడా కరెంట్ పోతుంది. నోటిఫికేషన్ ఇవ్వకుండానే 30వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారు. కాంగ్రెస్ నిజస్వరూపం తెలంగాణ యువతకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేశారు. రేవంత్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీ అని బిల్డప్ ఇస్తోంది. ఆగస్టు 15 వచ్చినా రెండు లక్షల రుణమాఫీ కాలేదు. అందుకే రాహుల్ గాంధీ రమ్మన్నా రావడం లేదు. రేవంత్ రెడ్డి తులం బంగారం కాదు తులం ఇనుము కూడా ఇవ్వరు. ఆసరా రూ.4 వేలు పెంచుతాం అని మాట తప్పారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని విమర్శలు చేశారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా రేవంత్ రేవంత్ సోదరులే కనిపిస్తున్నారు. ఇది కుటుంబ పాలన కాదా? కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చాలి. లేదంటే ప్రజల్లోనే వారి వైఫల్యాలను ఎండగడతాం. రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి కంపెనీకి రూ. వెయ్యి కోట్ల టెండర్ ఇచ్చారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ మాట్లాడుతున్నారు. ఇలా అబద్ధాలు చెబితే ఎవరైనా నమ్ముతారా? 2019లోనే మా సర్కార్‌తో కాగ్నిజెంట్ ఒప్పందం చేసుకుంది. కాగ్నిజెంట్‌ను కాంగ్రెస్ తీసుకొచ్చినట్లుగా కవరింగ్ ఇస్తున్నారు. మాయ మాటలు, స్టంట్లతో ప్రభుత్వం ఎక్కువ రోజులు నడపలేరు' అని కేటీఆర్ పేర్కొన్నారు. '2014లో కాంగ్రెస్ సర్కార్ మాకు రాష్ట్రాన్ని అప్పజెప్పిన నాటికి తెలంగాణ రూ.300 కోట్ల రెవెన్యూ మిగులు రాష్ట్రం. 2023లో మేము తిరిగి రాష్ట్రాన్ని అప్పగించే నాటికి రూ.5 వేల 900 కోట్ల రెవెన్యూ మిగులు ఉంది. అప్పులు చేస్తే రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఎలా ఉంటుంది. బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకోవడానికి మాకేం ఖర్మ. మాకు ఒప్పందం ఉంటే మా ఇంటి ఆడ బిడ్డ ఇన్ని రోజులు జైలులో ఉంటుందా. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ వీపు చింతపండు అవుతుంది. త్వరలోనే అన్ని నియోజక వర్గాల్లో శిక్షణ తరగతులు పెడతాం. కేసీఆర్ పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్ట్‌ను రేవంత్ తానే పూర్తి చేసినట్లు చెబుతున్నారు. ఈ స్టంట్లతో ప్రజలను మోసం చేయలేరు' అని కేటీఆర్ అన్నారు.

# ప్రకృతి విపత్తులతో అతలాకుతలం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా భారీవర్షాలు,వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. వయనాడ్ సహా ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో రెండోదఫా వరదలు ఆ రాష్ట్రాలను కుంగదీస్తున్నాయి. ఎందరో వరదల్లో కొట్టుకుపోతున్నారు. సహాయక చర్యలు అందక అనేకులు ఇక్కట్లు పడుతున్నారు. వివిధ రాష్ట్రాల్లో ఇటీవలి వర్షాలకు వరద నష్టం విపరీతంగా ఉంటోంది. సాయం కోసం మళ్లీ కేంద్రం వైపు చూడాల్సిన ఆగత్యం ఏర్పడింది. దేశస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ అనేకులు నీటిలోనే గడపాల్సిన దుర్గతి పట్టింది. ఇలాంటి దుస్థితి పోయేలా దేశాన్ని విపత్తు నిర్వహణా రంగంలో పటిష్టం చేసుకోవాల్సి ఉంది. ఇటీవలి కాలంలో ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా వరదలు ముంచెత్తాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనం లో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి. వయనాడ్ విషాదం అంతాఇంతా అని చెప్పలేం. వందకు పైగానే ఆచూకీ లేదు. ఎక్కడ కొట్టుకు ఓయారో జాడలేదు. కేంద్రం విదిలింపులపై రాష్ట్రాలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. విపత్తుల సమయంలో ఇలాంటి విమర్శలకు తావులేకుండా స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహాయాక చర్యల్లో నిమగ్న మయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. ఎంతగా నీరు వచ్చినా

అంతా సముద్రం పాలయ్యింది. అన్నింటికి మించి వరదల్లో ప్రజలు మునిగినా పాలకులు వారిపట్ల కనీస దయను కూడా ప్రకటించడం లేదు. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలిం చడం, ప్రాణ నష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలం దిస్తున్నారు.

# ప్రజలు మెచ్చేలా కాంగ్రెస్ పాలన

హైదరాబాద్: ప్రజలు మెచ్చే విధంగా కాంగ్రెస్ పాలన ఉందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిననాటి నుంచి 8 నెలల్లో పార్టీ పూర్తి నాయకత్వం ప్రజల్లోనే ఉందన్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ ప్రజల వద్దకు వెళ్లలేదని ఆక్షేపించారు. హైదరాబాద్‌లో ఆయన గురువారం మాట్లాడుతూ.. '8 నెలలుగా కాంగ్రెస్ నాయకత్వం ప్రజల్లోనే ఉంది. గత పదేళ్లుగా ప్రజల మధ్య కేసీఆర్ ఏనాడూ రాలేదు. అందుకే ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించారు. ప్రజలు నచ్చి, మెచ్చే పాలనను మా ప్రభుత్వం అందిస్తోంది. వారు ఇచ్చిన సమయాన్ని వృథా చేయట్లేదు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవకతవకలు, లోపాలు అన్ని ఇన్నీ కావు. వాటన్నింటినీ సవరిస్తాం. తప్పు చేసిన వారికి శిక్ష పడేలా చేస్తాం. ఆ తప్పిదాలు మరోసారి జరగకుండా చూస్తాం. ఆగస్టు 15తో 2 లక్షల రుణమాఫీ పూర్తయింది. రుణమాఫీ కానివారెవరైనా మిగిలితే అందరికీ మాఫీ చేస్తాం. ఇంత స్పష్టంగా మా పాలన కొనసాగుతుంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. అధికారం పోయే సరికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌కు పిచ్చి లేస్తోంది. వారికి నిద్ర కూడా పట్టడం లేదు. 8 నెలలకే ఉపఎన్నికలు వస్తాయని ఎందుకు ప్రచారం చేస్తున్నారు. ఉప ఎన్నికల పిచ్చిఏంటి? కేటీఆర్‌కు ఎన్నికలు అంటే అంత ఇష్టమా. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సున్నా సీట్లు ఇచ్చిన విషయం మర్చిపోయారా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ సొంత గడ్డా మెదక్‌లోనే బీఆర్ఎస్ ఓడిపోయింది. ట్రబుల్ షూటర్ అని బీఆర్ఎస్ నేతలు పిలుచుకునే హరీశ్‌రావుకు ఏమైంది. మెదక్‌లో బీఆర్ఎస్‌కు మూడో స్థానం వచ్చిందన్న విషయాన్ని కేటీఆర్ మర్చిపోయారా. అధికారంలో ఉన్న పార్టీలోకి ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, నేతలు చేరడం సాధారణమే. తమ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎవరైనా అనుకుంటారు. చేరికల సంప్రదాయం మొదలుపెట్టిందే కేసీఆర్. పదేళ్ళలో కేసీఆర్ ఏనాడూ ప్రజా పాలన అందించలేదు. ఆయన అధికారంలో ఉంటే ప్రజా భవన్, ఫాంహౌస్, ప్రతిపక్షంలో ఉంటే ఉప ఎన్నికలు. ఇదే బీఆర్ఎస్ వైఖరి. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉంటే ప్రజా సమస్యలపై పోరాడుతుంది. అధికారంలో ఉంటే ప్రజా పరిపాలన అందిస్తుంది. బీఆర్ఎస్ నేతలు ఉప ఎన్నికల జపాన్ని వీడాలి. ప్రజా సమస్యలపై సూచనలిస్తే స్వాగతిస్తాం. గోబల్స్ ప్రచారాన్ని ఆపండి. రూ. 2 లక్షల రుణమాఫీ బీఆర్ఎస్ నేతల కళ్ళ ముందే చేశాం. కనపడడం లేదా. కళ్ళకు గంతలు కట్టుకున్నారా, లేక రైతుల సంతోషాన్ని ఓర్వలేకపోతున్నారా? అని విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ గల్లీ పార్టీ.. మాది ఢిల్లీ పార్టీ. తెలంగాణ ప్రజలు సోనియా, రాహుల్‌గాంధీలకు ఓటేశారు. కేటీఆర్ ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. గల్లీ పార్టీ లీడర్ గల్లీలో ఉన్నారు. మా ఢిల్లీ పార్టీ లీడర్ ఢిల్లీలో ఉన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రతీ పనిని మా అగ్రనేతకు చెబుతాం' అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

**పార్టీ నాయకత్వం అంతా ప్రజల్లోనే ఉంది**
**కెసిఆర్ ఏనాడూ ప్రజల్లోకి రాలేదు**
**అందుకే ఓడించి ఇంట్లో కూర్చో బెట్టారు**
**అధికార పార్టీలో నేతలు చేరడం సర్వసాధారణం**
**దీనిని మొదలు పెటట్ఇందే కెసిఆర్**
**బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి**


VC NEWS వేగుచుక్క


# వరలక్ష్మీ వ్రతానికి అమ్మవారిని ఇలా అలంకరిస్తే...









శ్రావణమాసం అంటేనే అమ్మవారికి ఇష్టమైన మాసంగా చెప్పొచ్చు. ఈ మాసంలోనే లక్ష్మీ పూజ, వరలక్ష్మీ పూజలు అంటూ అమ్మవారిని ఎంతో నిష్టగా కొలుస్తాం. మరి ఇలాంటి పండుగ వాతావరణాన్ని తలపించాలంటే కొన్ని టిప్స్ పాటించాల్సిందే. ఇవన్నీ కూడా చూడ్డానికి ఆధ్యాత్మికంగా ఉంటూనే అందంగా కూడా కనిపించాలి. అందుకోసం కొన్ని కొన్ని పాటించాలి. అవేంటో తెలుసుకోండి.

అలంకరణ శ్రావణమాసంలో వచ్చే అతి పెద్ద పండుగల్లో వరలక్ష్మీ వ్రతం కూడా ఒకటి. ఈ నెలంతా తెలుగు లోగిళ్ళు సందడి సందడిగా మారతాయి. చక్కగా తోరణాలు, రంగురంగుల రంగవల్లులు ఇలా ఎన్నో ఉంటాయి. కొత్త కోడళ్ళు నోములు, వ్రతాలు, ముత్తైదువుల వాయినాల ఒకటా రెండా ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి మహిళ కూడా అమ్మవారిని అలంకరించి తమ ఇంట్లోనే ఆ తల్లిని కొలువై ఉంచినట్లుగా భావిస్తుంది.

దీపం కుందులు.. ఇక పూజ అంటేనే దీపాలు.. పెద్దపెద దీపాలని వెలిగిస్తూ పూజ అయ్యేంత వరకూ వాటిని అలానే ఉంచుతారు. వీటిని కూడా మీకు ఇష్టమైనవి వాడొచ్చు. కొంతమంది సిల్వర్ కుందులు వాడితే మరికొంతమంది జర్మన్ సిల్వర్ వాడతారు. ఇలా వీటిని మీరు వాడినప్పుడు అందులోని క్రియేటివిటీగా వాటిని చక్కగా అలంకరించొచ్చు. పూలతో, అమ్మవారి ప్రతిమలుగా ఇలా ఏవైనా మీ సృజనాత్మకతకే వొదిలేస్తున్నాం. చక్కగా వీటిని తీర్చిదిద్దండి.



కలశం.. వ్రతంలో ముఖ్యమైన స్థానం కలశానికే దక్కుతుంది. దీనిని మీరే ఇత్తడి, రాగి పాత్రలతో తయారు చేయొచ్చు. అదనపు అలంకరణకి వస్త్రాన్ని చుట్టుడం పూలు, దండలు, వేయడం చేయొచ్చు. ఇలా కుదరదంటే రెడిమేడ్ కలశాలు కూడా దొరుకుతున్నాయండి. వీటని కొని నేరుగా పూజలో పెట్టొచ్చు. వీటన్నింటిని కళాకారులో ఎంతో చక్కగా అందంగా తయారు చేస్తున్నారు.

అమ్మవారి ప్రతిమలు.. ఇలా అమ్మవారిని అలంకరించడంలోనూ రోజులు మారే కొద్దీ మార్పులొచ్చాయి. అప్పట్లో మహిళలు పీటలు వేసి కలశాన్ని అమ్మవారిగా భావించి వ్రతం చేస్తే.. మరి కొంతమంది దేవి మాత ఫొటోను పెట్టడం, మరికొందరేమో పసుపుతో అమ్మవారిని తీర్చిదిద్ది పూజించే వారు. రాను రాను ఇదే సాంప్రదాయానికి అమ్మవారి ముఖాలు, నిలువెత్తు రూపాలే అందుబాటులోకి రావడంతో నిజంగానే ఆ అమ్మవారి నట్టింట కొలువై ఉన్నారేమో అనే భ్రాంతిని కలిగిస్తున్నాయి. చక్కని తల్లి చందమామ లాంటి రూపు.. తలపై కిరీటం, మెడలో హారాలు, పట్టుచీరలు, జలపాతం లాంటి కురులకి సొగసైన జడలు.. ఇలా ఒక్కసారిగా చూస్తే ఇల్లే కోవలలా మారినట్లుగా అనిపిస్తుంది. ఇందుకోసం మీరు కూడా మార్కెట్లో అమ్మవారి రూపులు తీసుకొచ్చి, గాజులు, కిరీటాలు, జడ బిళ్ళలు, వడ్డాణాలు, ఇంకేంటి మీరే అమ్మవారిని దగ్గరుండి కన్నబిడ్డని తల్లి అలంకరించినట్లుగా అలంకరించుకోవచ్చు. ఇలా అమ్మవారిని అలంకరించి చూడండి.. అంతకుమించిన ఆనందం మరెక్కడా ఉంటుంది.



అమ్మవారి పీఠం.. సాక్షాత్తూ అమ్మవారి వచ్చి ఆసీన్నులయ్యే పీఠాన్ని కూడా చక్కగా అందంగా ముగ్గు వేసి అలంకరించండి. వీటిని కూడా మీరే ఒపిగ్గా తయారు చేయొచ్చు. లేకపోతే అందమైన ముగ్గులు, బంగారు, వెండి పూతలతో ఉండే పీటలు కూడా అందుబాటులో ఉంటాయి. వాటిని తీసుకొచ్చి వాడుకోవచ్చు. ఏదైనా సరే ముందురోజే ప్రిపేర్ చేయండి. అప్పుడే ఆ రోజుకి హడావిడి ఉండదు.

తెరలు.. అమ్మవారినైతే అలంకరించాం.. మరి చుట్టూ ఉండే వాతావరణాన్ని కూడా కోవెలలా కనిపించాలిగా.. అందుకోసం మీరు వెనకాల చక్కగా కనిపించే తెరల్ని కూడా కొనొచ్చు. ఇవి మార్కెట్లో ఒక్కో తీరుగా ఎంతో అందంగా నిజమైన ఆలయ రూపంగా కనిపిస్తూ ఉంటాయి. తక్కువ ధర నుంచి ఎక్కువ ధరకి చాలా అందుబాటులో ఉంటాయి. అరిటాకులు, అమ్మవారి చిత్రాలూ, పూలు, దీపాలు ఇలా ఎన్నో తెరలు త్రీడి ప్రింట్లతో దొరుకుతున్నాయి. ఇవన్నీ కాదంటే.. మీరే ఏంచక్క పట్టు వస్త్రంతో బ్యాక్‌గ్రౌండ్‌ని పెట్టేసి చుట్టూ పూలు, ఆకులతో దండలులుగా చేసి అలంకరించొచ్చు.



వాయినాలు.. ఇచ్చే వాయినం కూడా కాస్తా అందంగా ఉండాలంటే చిన్న బాస్కెట్స్ తయారు చేసి అందులో పండ్లు, పసుపు, కుంకమలు, గాజులు, ఆకు వక్క, ఇక మీ ఇష్టం మీ ఇంటికొచ్చే ముత్తైదువులే అష్టలక్ష్ములుగా భావిస్తారు కాబట్టి.. వారికిచ్చే వాటిని కూడా మన స్థోమతని బట్టి ఉన్నంతలో చక్కగా అలంకరించి ఇవ్వొచ్చు. ఆ అవకాశం లేకపోతే అన్నీ అలంకరించిన వాయినాలు కూడా అందుబాటులో ఉంటాయి. వీటిని ఇస్తూ ఇస్తినమ్మా వాయినం అంటూ ఆత్మీయంగా ఇస్తే.. పుచ్చుకుంటినమ్మ వాయినం అని అతిథులు అనకుండా ఉంటారా.. వీటితో పాటు.. పూజలో వాడే ప్రతి వస్తువుని కూడా చూడచక్కగా ఉండేలా చూసుకోండి. మీరు ప్రతి వస్తువుని కొనాల్సిన పనిలేదు. మీకు సమయం ఉంటే చేయండి. లేకపోతే ఇంట్లోనే వాటిని ముందుగా చక్కగా క్లీన్ చేసి తయారు చేసి పెట్టండి. వీటి వల్ల సమయానికి హడావిడి లేకుండా ఉన్న సమయంలో చక్కగా పూజ చేసుకుని సమయాన్నంతా అమ్మవారి పూజలోనే నిమగ్నం చేసి ఆధ్యాత్మికంగా పూజ చేసుకున్నవారవుతారు.









## వాయినాలు..

ఇచ్చే వాయినం కూడా కాస్తా అందంగా ఉండాలంటే చిన్న బాస్కెట్స్ తయారు చేసి అందులో పండ్లు, పసుపు, కుంకమలు, గాజులు, ఆకు వక్క, ఇక మీ ఇష్టం మీ ఇంటికొచ్చే ముత్తైదువులే అష్టలక్ష్ములుగా భావిస్తారు కాబట్టి.. వారికిచ్చే వాటిని కూడా మన స్థోమతని బట్టి ఉన్నంతలో చక్కగా అలంకరించి ఇవ్వొచ్చు. ఆ అవకాశం లేకపోతే అన్నీ అలంకరించిన వాయినాలు కూడా అందుబాటులో ఉంటాయి. వీటిని ఇస్తూ ఇస్తినమ్మా వాయినం అంటూ ఆత్మీయంగా ఇస్తే.. పుచ్చుకుంటినమ్మ వాయినం అని అతిథులు అనకుండా ఉంటారా.. వీటితో పాటు.. పూజలో వాడే ప్రతి వస్తువుని కూడా చూడచక్కగా ఉండేలా చూసుకోండి.

# వీటిని పాటిస్తే చర్మం మెరుస్తుంది..

చర్మం అందంగా మెరుస్తూ కనిపించాలంటే కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అలాంటప్పుడే చర్మం చక్కగా మెరుస్తూ అందంగా కనిపిస్తుంది. ఆ జాగ్రత్తలు ఏంటో తెలుసుకోండి. వీటిని రెగ్యులర్‌గా ఫాలో అయితే మీ స్కిన్ కచ్చితంగా మెరుస్తుంది. అందమైన చర్మం అంటే అందరికీ ఇష్టమే చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే బయట నుంచి మాత్రమే కాదు చర్మాన్ని లోపలి నుంచి కూడా కాపాడుకోవాలని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. అందుకోసం ఏయే టిప్స్ పాటించాలో చూద్దాం. పోషకాహారం.. ఆరోగ్యంగా ఉండాలనుకుంటే మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. మనం తీసుకునే ఆహారం కూడా మన చర్మాన్ని కాపాడుతుంది. ఎక్కువ షుగర్ తీసుకోవడం వల్ల చర్మ ముడతలు, మొటిమలు వంటి సమస్యలు వస్తాయి. అందుకే వీటి బదులు.. ప్రోటీన్లు, పీచుపదార్థాలు ఎక్కువగా ఉన్న పండ్లు, కూరగాయలు తీసుకోవడం మంచిది. జంక్ ఫుడ్ తీసుకోవడం ఆరోగ్యానికి , చర్మానికి చాలా మంచిది. కాబట్టి, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోండి. మెరిసే చర్మానికి నీరు తాగడం కూడా ముఖ్యమే. రోజుకి కనీసం 8 నుండి 10 గ్లాసుల నీరు తాగాలి. దీని వల్ల ఆరోగ్య ప్రయోజనాలతో పాటు చర్మానికి మెరుపు సొంతమవుతుంది. ఇందుకోసం పుచ్చకాయలు, దోసకాయలు వంటి వాటర్ కంటెంట్ ఫుడ్స్ కూడా తీసుకోవాలి.

సన్ స్క్రీన్.. ఆరోగ్యకరమైన చర్మానికి సన్‌స్క్రీన్ కూడా చాలా ముఖ్యం. సూర్యుని యూవీ కిరణాలు చర్మాన్ని దెబ్బ తీస్తాయి. అందుకే మేకప్ వేసుకునే ముందు కూడా సన్‌స్క్రీన్ అప్లై చేయడం, ఆ తర్వాత బ్యూటీ ప్రోడక్ట్స్ వాడడం మంచిది.

స్కిన్ కేర్ రొటీన్.. చర్మాన్ని కాపాడడంలో స్కిన్ రొటీన్ కూడా చాలా ముఖ్యం. ఇందులో ముందుగా బయటికి వెళ్ళి వచ్చాక ముఖాన్ని కడగడం. దీని వల్ల చర్మ రంధ్రాలపై దుమ్ము లేకుండా ఉంటుంది. పడుకునే ముందు మీ చర్మ రకాన్ని బట్టి మైల్డ్ క్లెన్సర్‌తో ముఖాన్ని క్లీన్ చేసుకోండి. తర్వాత మంచి మాయిశ్చరైజర్స్, సీరమ్ అప్లై చేయండి. రాత్రి సీరమ్ అప్లై చేయడం వల్ల స్కిన్ చాలా బావుంటుంది. మంచి నిద్ర అనేది చర్మాన్ని తాజాగా, హెల్దీగా ఉంచుతుంది. హెల్దీ ఫుడ్‌తో పాటు ఎనిమిది గంటల నిద్ర అనేది చాలా అవసరం. సరిగ్గా నిద్రపోకపోతే కంటి చుట్టూ నల్లని వలయాలు వస్తాయి. అందుకే హ్యాపీగా నిద్రపోవాలి.





సహజ పదార్థాలు.. అదే విధంగా, చర్మాన్ని కాపాడుకోవాలంటే కేవలం కాస్ట్లీ క్రీమ్స్ మాత్రమే కాదు.. సహజంగా దొరికే దోసకాయ, బొప్పాయి, పండిన అరటిపండు, అలోవేరా జెల్, రోజ్ వాటర్ వంటి వాటిని కూడా వాడొచ్చు. ఇవన్నీ మీ చర్మానికి చాలా మంచిది. వీటి వల్ల చర్మం మెరుస్తూ కాంతివంతంగా మారుతుంది. చర్మానికి ఎక్స్‌ఫోలియేషన్ కూడా చాలా మంచిది. దీని వల్ల చనిపోయిన చర్మ కణాలు తొలగి స్కిన్ నీట్‌గా తయారవుతుంది. కాబట్టి, స్కిన్‌ని ఎక్స్‌ఫోలియేట్ చేయడం వల్ల మాయిశ్చరైజర్ చర్మాన్ని బాగా అబ్జార్బ్ చేసుకుంటుంది. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# గుండెకు కూడా మంచిది..!

మనం వంటకు వాడే నూనె, మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుందనేది కాదనలేని వాస్తవం. సాధారణంగా మన వంటల్లో నూనె కొంచెం ఎక్కువగానే ఉంటుంది. మనం వాడే వంట నూనె మంచిది కాకాపోతే.. అనేక ఆరోగ్యం సమస్యలు ఎదురవుతాయి. అందుకే మనం మంచి వంట నూనె ఎంచుకోవలసి ఉంటుంది. రైస్ బ్రాన్ నూనెను వంటకు వాడితే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నూనెను బియ్యం పొట్టు నుంచి తీస్తారు. ఇది వంటకు చక్కటి రుచిని, తేలికపాటి సువాసను జోడిస్తుంది. దీనిలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. రైస్ బ్రాన్ రైస్ బ్రాన్ ఆయిల్ ఆరోగ్యా ప్రయోజనాలు తెలుసుకోవాలంటే..

గుండెకు మేలు చేస్తుంది.. మీ వంటకు రైస్ బ్రాన్ ఆయిల్ వాడితే.. గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. రైస్ బ్రాన్ ఆయిల్‌లోని ఓరిజానాల్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది కొలెస్ట్రాల్ శోషణను తగ్గిస్తుంది, శరీరంలో పేరుకున్న కొలెస్ట్రాల్ కరిగిస్తుంది. దీనిలో మోనోఅన్‌శాచురే టెడ్, పాలీఅన్‌శుచ్యురేటెడ్, సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఒక ఇరానియన్ అధ్యయనం ప్రకారం, రైస్ బ్రాన్ ఆయిల్ డైట్‌లో చేర్చుకుంటే.. గుండె సమస్యలు ముప్పు తగ్గుతుంది.

షుగర్ పేషెంట్స్‌కు మంచిది.. జర్నల్ ఆఫ్ న్యూట్రిషనల్ బయోకెమిస్ట్రీలో ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం, రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగం టైప్ 2 డయాబెటిస్ రోగులలో రక్తంలో చక్కెర స్పైక్‌లను 30% గణనీయంగా తగ్గించిందని వెల్లడించింది. ఇది షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తుంది.?

బరువు తగ్గుతారు.. రైస్ బ్రాన్ ఆయిల్‌కు కొలెస్ట్రాల్ తగ్గించే సామర్థ్యం ఉంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనిలోని ఓరిజానాల్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది జీవక్రియ రేటును పెంచి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

క్యాన్సర్‌కు చెక్.. రైస్ బ్రాన్ ఆయిల్‌లోని యాంటీఆక్సిడెంట్ల సమూహం టోకోట్రినాల్స్ బలమైన క్యాన్సర్ నిరోధక ప్రభావాలను కలిగి ఉంటాయి. బ్రెస్ట్, ఊపిరితిత్తులు, అండాశయం, కాలేయం, మెదడు,ప్యాంక్రియాస్‌లో క్యాన్సర్‌గా ఏర్పడే కణాల పెరుగుదలను టోకోట్రినాల్స్ నియంత్రిస్తాయని అధ్యయనాలు వెల్లడించాయి. రైస్ బ్రౌన్ అయిల్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫైటోస్టెరాల్స్, పాలీశాకరైడ్స్, మినరల్స్, మెగ్నీషియం, సెలీనియం, జింక్, విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వంటి ట్రేస్ మినరల్స్ వంటి శక్తివంతమైన మొక్కల సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి , ఇన్‌ఫెక్షన్లను అరికట్టడానికి తోడ్పడతాయి. ఈ వంట నూనె లిపిడ్ ప్రొఫైల్, మెటబాలిక్ సిండ్రోమ్‌ను ప్రభావితం చేస్తుంది, రోగనిరోధక శక్తిని ప్రేరేపిస్తుంది.





# ఇంట్లోనే మౌత్‌వాష్ తయారు

దంతాలు, చిగుళ్ల దృఢంగా ఉంచుకోవడానికి, నోటి నుంచి దుర్వాసన రాకుండా ఉండాలంటే.. నోటిని ఆరోగ్యంగా ఉంచుకోవాలి. ఈ రోజుల్లో నోటి దుర్వాసన నుంచి బయటపడటానికి చాలామంది మౌత్ వాష్‌ని వాడుతున్నారు. ఉదయాన్నే లేచి బ్రష్ చేసుకున్న తర్వాత మౌత్‌వాష్‌తో నోరు పుక్కిలించడం మనలో చాలామంది చేసేదే. దంతాలు-చిగుళ్ల ఆరోగ్యానికి, నోటి దుర్వాసనను దూరం చేయడానికి ఈ ప్రక్రియ తోడ్పడుతుంది. అయితే, మార్కెట్లో లభించే మౌత్‌వాష్‌లోని కెమికల్స్ మన నోట్లోని చెడు బ్యాక్టీరియాతో పాటుగా మంచి బ్యాక్టీరియాను కూడా చంపుతుందని కొన్ని పరిశోధనాలు వెల్లడిస్తున్నాయి. అంతేకాదు ఇది నోటి ఆరోగ్యకరమైన సూక్ష్మజీవిని నిర్వహించే సామర్థ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుందని నిపుణులు అంటున్నారు. ఇంట్లో దొరికే సహజ పదార్థాలతో మౌత్ వాష్‌లు ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.?

వంట సోడాతో.. అర గ్లాస్ గోరువెచ్చని నీళ్లలో అర టీస్పూన్ బేకింగ్ సోడా వేసి కలపండి. ఈ నీళ్లను మౌత్ వాష్‌గా వాడొచ్చు. ఈ నీళ్లతో రోజుకు 3 నుంచి 4 సార్లు మౌత్ వాష్ చేసుకోవచ్చు. నోటి దుర్వాసన తగ్గించడానికి, నోటిలోని చెడు బ్యాక్టీరియాను నాశనం చేయడానికి బేకింగ్ సోడా సహాయపడుతుంది. దీని ఆల్కలీన్ స్వభావం లాలాజలని పెంచుతుంది. సోడా, కెఫిన్ డ్రింక్స్ తాగినప్పుడు నోటి బ్యాక్టీరియా ద్వారా ఉత్పత్తి అయ్యే యాసిడ్స్‌ను తటస్తం చేయడానికి బేకింగ్ సోడా సహాయపడుతుంది.?





కొబ్బరి నూనెతో.. కొబ్బరి నూనె న్యాచురల్ మౌత్ వాష్‌లా సహాయపడుతుంది. మీరు నోరు శుభ్రం చేసుకోవడానికి 1 టేబుల్ స్పూన్ పచ్చి కొబ్బరి నూనె తీసుకుని 10 నిమిషాల పాటు పుక్కిలించండి. నూనెను ఉమ్మివేసి, సాధారణ నీళ్లతో మళ్లీ శుభ్రం చేసుకోండి. రోజూ బ్రష్ చేసేముందు ఇలా చేస్తే నోరు ఆరోగ్యంగా ఉంటుంది. కొబ్బరి నూనె శరీరాన్ని డీటాక్స్ చేస్తుంది. ఇది నోటిలో ఏర్పడటాన్ని తగ్గిస్తుంది.

ఉప్పుతో.. అర గ్లాస్ గోరువెచ్చని నీళ్లలో అర స్పూన్ ఉప్పు వేసి మిక్స్ చేయండి. ఈ నీళ్లను నోటిలో వేసుకుని పుక్కిలించండి. మీరు భోజనం తర్వాత ఇలా చేస్తే.. నోరు ఆరోగ్యంగా ఉంటుంది. సాల్ట్ వాటర్, మీ నోటిలో చెడు బ్యాక్టీరియా పెరుగుదలను అడ్డుకుంటుంది. ఇది దంత ఫలకం ఎక్కువగా రాకుండా అడ్డుకుంటుంది.

కలబంద జ్యూస్.. అరకప్పు కలబంద జ్యూస్‌లో 1/2 కప్పు డిస్టిల్డ్ వాటర్, 1/2 బేకింగ్ సోడా వేసి కలపండి. మీరు బ్రష్ చేసిన తర్వాత.. ఈ నీటిని మౌత్ వాష్‌లా వాడండి. మీరు ఈ నీటితో రోజుకు 3 నుంచి 4 సార్లు మౌత్ వాష్ చేసుకోవచ్చు. కలబంద నోటిని శుభ్రం చేస్తుంది. చిగుళ్లు, పళ్లను దృఢంగా ఉంచుతుంది. కలబంద చిగుళ్ల రక్తస్రావాన్ని తగి స్తుంది. ఫలకం తక్కువ ఏర్పడేలా చూసుకుం టుంది.

పెప్పర్‌మింట్ ఆయిల్‌తో.. ఒక కప్పు డిస్టిల్డ్ వాటర్‌లో 2,3 చుక్కల పెప్పర్‌మింట్ ఆయిల్ వేయండి. మీరు ఈ వాటర్‌ను మౌత్ వాష్‌లా వాడొచ్చు. ఇది నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. నోటిలోని బ్యాక్టిరియాను నాశనం చేస్తుంది. ఆరోగ్యానికి సంబంధించిన ఏ సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

వేగుచుక్క TELUGU DAILY NEWS



వేగుచుక్క న్యూస్: నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ.



వేగుచుక్క న్యూస్: స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యా ఫలాలు అందరికీ అందాలి.

## - బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, ఆగస్టు 15:**



లక్షలాదిమంది స్వాతంత్ర్య సమర యోధులు, కోట్లాదిమంది భారతీయుల అచంచలమైన పోరాటాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్య ఫలాలను అందరికీ సమానంగా దక్కే వరుకు ఉద్యమించాలని బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ పిలుపునిచ్చారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద, నగరంలోని గిరిరాజ్ కాలేజ్ పక్కన ఉన్న పూలే- అంబేడ్కర్ నగర్ లలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. ఎందరో మహనీయుల రక్తతర్పణంతో సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని అతికొద్దిమంది ఆధిపత్య పెట్టుబడిదారుల కబంధ హస్తాల్లో చిక్కిమగ్గుతున్నదని అన్నారు. తత్ఫలితంగా దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలు ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అగ్రకుల పేదలైన బహుజన ప్రజలకు రాజ్యాధికారంలో సమాన వాటా దక్కినప్పుడే బహుజనులే పాలకులైప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత, జిల్లా ఉపాధ్యక్షులు సాయి కాంబ్లే, బిఎల్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బిఎల్ టియు జిల్లా ఉపాధ్యక్షులు టి. రాజ్ కుమార్, అన్నభావు సాఠే మాదిగ సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధర్ గాయక్వాడ్, ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు కేశవ్, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తున్నాం.

## - తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.











**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి**

ప్రజా సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రమేష్ రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ స్టేడియంలో గురువారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరిందని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు ఈ ప్రభుత్వం తోనే నెరవేరుతాయని ప్రజలు విశ్వసించారు. ప్రజలకు స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం అందుబాటులో ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు



ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయ హస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచి అమల అమలు చేసిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించుటకు, పరిపాలనను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లడంతో పాటు సమస్యల పరిష్కారంనకు ప్రభుత్వం సరికొత్త కార్యక్రమం తీసుకువచ్చిందని, దాని పేరే ప్రజా పాలన అన్నారు. జిల్లాను నేర రహిత సమాజంగా మార్చడానికి పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలతో పాటు మనందరి సహాయ సహకారాలు తోడు కావాలని కోరారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను తెలుపుతూ శకటాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఐకెపి, మహిళా శిశు సంక్షేమ , ఉద్యానవన , అగ్నిమాపక , ఆరోగ్య, విద్యాశాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. సమావేశంలో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ, అధికారులు పాల్గొన్నారు.

# జిజిహెచ్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు.

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్:**



జిజిహెచ్ లో ఘనంగా గురువారం స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యులు డాక్టర్. రవీంద్ర నాథ్ సూరి తో కలిసిసూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీంద్ర నాథ్ సూరి మాట్లాడుతూ, ఎందరో మహానుభావుల, స్వాతంత్ర వీరుల త్యాగ ఫలితంగా ఈ దినోత్సవం జరుపుకుంటున్నామని, మనం ఎప్పుడూ వారి త్యాగాన్ని స్మరించుకుంటూ వారికి నివాళు లర్పించాలని తెలిపారు. ఇకపోతే గతంతో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రులు ఎంతో అభివృద్ధి చెందాయని ఇది గొప్ప మార్పు అని, దీనివలన పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను తృణ ప్రాయంగా త్యాగాలు చేసిన త్యాగమూర్తులను గుర్తు చేసుకొని స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నదని,

దాదాపుగా నాలుగు తరాలుగా పోరాడి మనకు ఈ స్వతంత్రం తీసుకురావడం జరిగిందని అన్నారు. స్వరాజ్యం నా జన్మ హక్కు అని బాలగంగాధర్ తిలక్ మనకు ఒక నినాదాన్ని ఇచ్చారు, అలాగే సత్యాగ్రహం ద్వారా మహాత్మా గాంధీ మనని ముందుకు నడిపించారని గుర్తు చేశారు. అనంతరం ఆస్పత్రిలో వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రములను అందజేశారు.

# "అల్ఫోర్స్" లో ఘనంగా పంద్రాగష్టు వేడుకలు.

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్**



జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో పంద్రాగష్టు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ముభారకనగర్, గాయత్రినగర్, దుబ్బ లోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో అట్టహాసంగా ఏర్పాటుచేసినటువంటి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో విద్యాసంస్థల నిర్వాహకులు పాల్గొని మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు జాతీయ నాయకుల చిత్రపటాలకు ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, దేశానికి స్వతంత్ర రావడం వల్లే నేడు ప్రతి ఒక్కరు దేశంలో ఉన్నతమైన స్థితిలో ఉంటున్నారని, భద్రంగా జీవనాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు దేశభక్తిని చాటి వారి అడుగుజాడల్లో పయనించి ఖ్యాతిని గడించాలని కోరారు. భారతదేశం ఇతర దేశాలకు ధీటుగా అభివృద్ధిని సాదిస్తూ పురోగమిస్తుండడం చాలా హర్షించదగ్గ విషయమని గుర్తుచేశారు. భారతదేశం సాంకేతిక రంగంలో చారిత్రాత్మక విజయాలను సాధిస్తూ అద్భుతమైన ఆవిశ్కరణకు నాంది పలకడం చాలా గొప్ప విషయమని అన్నారు.ప్రతి ఒక్కరు దేశాన్ని సంరక్షించాలని, దేశంలోని వనరులను పొదుపుగా వాడుకోవాలని, సామాజిక బాధ్యతలను విధిగా నిర్వహించి సమాజాభివృద్ధికి దోహదపడాలని కోరారు. సమాజానికి ఉత్తమమైన సేవలు అందించడానికి, స్వాతంత్ర సమరయోధుల ఆదేశిక సూత్రాలను క్రమంగా పాటించి దేశాభివృద్ధికి తోడ్పాటునందించాలని అన్నారు.వేడుకలలో భాగంగా వారు ప్రదర్శించినటువంటి "హమారా భారత్ స్వర్ణదేశ్"", "జాతిపిత మహాత్మ – అనుసరిస్తాం నీ మార్గం" నృత్యాలు చాలా ఆకర్షించాయి. ప్రత్యేకంగా విద్యార్థులు ప్రదర్శించిన ఏకపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులకు ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ఛైర్మెన్ డా" వి. నరేందర్ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# తంగళ్లపల్లి ఎస్సై డి. సుధాకర్‌కు ప్రశంసా పత్రం.

**వేగుచుక్క న్యూస్,సిరిసిల్లా**



పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు తంగళ్లపల్లి ఎస్సై డి. సుధాకర్ ప్రశంసా పత్రం అందుకున్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రం తీసుకోవడం జరిగింది. 2014 బ్యాచ్ కు చెందిన సుధాకర్ ఇది మూడవ ప్రశంసా పత్రం అందుకోవడం అభినందనీయం. ముదోల్ ప్రాంతానికి చెందిన సుధాకర్ విద్యార్థి దశ నుండే విద్యార్థి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాడు. ఎస్సై గా సైతం ప్రజా సమస్యలపై నిస్వార్థంగా విధులు నిర్వహించడంతో పాటు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం ఆదర్శనీయం.

# రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్‌కు సిఎం రేవంత్ హాజరు



హైదరాబాద్: పంద్రాగస్ట్‌ను పురస్కరించుకుని రాజ్‌భవన్‌లో గవర్నర్ బిష్ణుదేవ్ తేనీటి విందు ఇచ్చారు. ఎట్‌హోమ్ కార్యక్రమం నిర్వహిచడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పలువురు హాజరయ్యారు. అలాగే పలువురు అధికారులు, ఇతర నేతలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా వగర్నర్ దంపతులు స్వయంగా ఆహుతను ఆహ్వానించారు. ఇదిలావుంటే కార్యక్రమానికి విపక్ష బిఆర్‌ఎ÷– దూరంగా ఉంది. ఇకపోతే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. రెండ్రోజులపాటు పర్యటించి వివిధ కంపెనీలతో భేటీ కానున్నారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై అధిష్ఠానం పెద్దలతో మాట్లాడనున్నారు. ఇటీవలే అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన సీఎం మరోసారి ఢిల్లీకి వెళ్లనుండడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండ్రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఆపిల్, ఫాక్స్ కాన్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై వారితో చర్చించనున్నారు. అలాగే శనివారం రోజున కాంగ్రెస్ హై కమాండ్‌తో భేటీ కానున్నారు. నూతన పీసీసీ చీఫ్, మంత్రి వర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులపై కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీలతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఏర్పాటు చేయనున్న రాజీవ్ గాంధీ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోనియా గాంధీని ఆహ్వానించనున్నారు. అలాగే వరంగల్‌లో నిర్వహించే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని ఆహ్వానిస్తారు. అదే రోజు సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు

VC NEWS వేగుచుక్క
TELUGU DAILY NEWS

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు.





**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి.**

**ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్,**

ఆగస్టు 15 : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన చైర్మన్ అనిల్, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా కొనసాగిన శకటాల ప్రదర్శనను తిలకించారు. వ్యవసాయ, జిల్లా పంచాయతీ విభాగం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, పౌర సరఫరాల శాఖ, వైద్యారోగ్యం తదితర శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాల గురించి తెలియజేస్తూ, ఆకట్టుకునే రీతిలో శకతాల ప్రదర్శన కొనసాగింది. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. వివిధ పథకాల కింద మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. మోపాల్, నందిపేట్ కస్తూర్బా పాఠశాలల బాలికలతో పాటు నవీపేట్ జెడ్పి హై స్కూల్ విద్యార్థులు దేశభక్తి గేయాలపై ఎంతో అలవోకగా చూడచక్కని రీతిలో ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి అనిల్, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందిస్తూ, బహుమతులు ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అరవింద్ ధర్మపురి, ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్.భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, నగర మేయర్ నీతూకిరణ్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, రాష్ట్ర సహకార ఫెడరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, జిల్లా జడ్జి కె.సునీత, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.











# "సత్యశోధక్" లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**వేగుచుక్క న్యూస్, సిరికొండ, ఆగస్టు 15:**

స్వరాజ్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకొంటూ, దేశం పట్ల ప్రతీ ఒక్కరం భాధ్యతతో సురాజ్యం కోసం పాటుపడాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట బాద్యులు కె. సాల్మన్ అన్నారు. సత్యశోధక్ పాఠశాలలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కె. సాల్మన్ హాజరయ్యారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య జాతీయ పతాకవిష్కరణ చేశారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి కె.సాల్మన్ మాట్లాడుతూ, రెండు శతాబ్దాల బ్రిటిష్ వలస పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి దారితీసిన పోరాటాన్ని గౌరవిస్తూ, దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ఉత్సాహంగా జరుపుకునే ఈనాటి వేడుకలని అన్నారు. స్వతంత్ర భారతం కోసం ప్రాణాలర్పించిన నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించేందుకు సరైన వేదిక ఈ స్వాతంత్ర్య దినోత్సవమని అన్నారు. మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాల సాధనకు భారతీయులందరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను తెలుపుతూ ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, ఉపన్యాసాలు, నాటికలు అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ మరియు ఇతర క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



















# నలంద"లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం సంబరాలు.



**వేగుచుక్క న్యూస్,ఆర్మూర్:**

మామిడిపల్లిలో గల నలంద పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన ఆట, పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అలాగే గత వారంలో నిర్వహించిన ఎఫ్ ఏ-1 పరీక్షలలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో మెడల్స్ , సర్టిఫికెట్స్ తో సత్కరించారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకుంది. ఈ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

















# కాకతీయ"లో ఘనంగా వేడుకలు.



**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్:**

నగరంలోని కాకతీయ విద్యా సంస్థల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాకతీయ కెటీఎస్ లో విద్యా సంస్థ డైరెక్టర్ రామోజీ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యా సంస్థల మరో డైరెక్టర్ సీహెచ్ రజనీకాంత్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.







# పాలకుల్లో చిత్తశుద్ధి లోపం..ప్రజలకు శాపం !

దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా భారత స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మువన్నెల జెండా రెపరెపలాడింది. ఆకాశాన్ని ముద్దాడుతుందా అన్న రీతిలో త్రివర్ణ పతకాలు ఎగురవేశారు. ప్రజలంతా తమవంతుగా దేశభక్తిని చాటారు. నేతలు కూడా జెండాలు ఆవిష్కరించారు. ఊరూవాడా త్రివర్ణపతాకం ఎగిరింది. ప్రజలు ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొని ఐక్యతను చాటారు. మనమంతా ఒక్కటే అని చాటారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోంది... దినదిన ప్రవర్ధమానమవుతోంది... అని ప్రకటించుకోవడం కాదు..ప్రజలు ఏ మేరకు దానిని పొందగలుగుతున్నారన్నదే ముఖ్యం. ఇదే సందర్భంలో మనం మనదేశ పురోగతిపై మననం చేసు కోవాలి. నేతలంతా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఏటా స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా జరుపు కుంటున్నా..గంభీరమైన ఉపన్యాసాలు ఇస్తున్నా దేశం గురించి నేతలు ఆలోచిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. ఎందుకంటే నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్న చందంగా పరిస్థితి తాయరవుతోంది. ఇన్నేళ్లయినా సామాన్యుల బతుకులు బాగుపడడం లేదు. నాయకులు అభివృద్ధి చెందుతున్నారు. అధికారం అనుభవిస్తున్నారు. కానీ ప్రజల బతుకులు మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయ్యింది. ఈ పరిస్థితి మారాలంటే నాయకుల్లో మార్పు రావాలి. వారి ఆలోచనా ధోరని మారాలి. తామంతా దేశ సేవకోసం అధికారం చేపడు తున్నామన్న ప్రతిజ్ఞ చేసుకోవాలి. ఎందుకంటే నెహ్రూ నుంచి నేటి వరకు మన స్వతంత్ర భారతావనిలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. ఇప్పటికీ ఎదురవుతూనే ఉన్నాయి. ప్రధానంగా ఉగ్రవాదం, నిరుద్యోగం, మాదకద్రవ్యాల వాడకం పెచ్చుమీరాయి. ఉగ్రవాదులు విదేశీ గడ్డపై నుంచి సవాళ్లు విసురుతున్నారు. దేశ విభజనతో ప్రత్యేక దేశంగా ఏర్పడ్డ పాకిస్తాన్ తన కుత్సిత బుద్ధితే తన దేశంలో ఉగ్రవాద ఫ్యాక్టరీని పెట్టి సవాళ్లు విసరుతోంది. దీంతో ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. సరిహద్దుల రక్షణలో జవాన్లు అమరులవుతున్నారు. ఈ సవాళ్లను అధిగమించేలా ప్రజలను చైతన్యం చేసేలా పాలకులు సంకల్పం తీసుకోవాలి. ప్రధానంగా రాజకీయ అవినీతి ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా గుర్తించాలి. పాలకులు ప్రజాస్వామ్యాన్ని ప్రైవేట్ వ్యాపారంగా చూడరాదు. ప్రస్తుతం ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ కూడా ఒకటిగా ఉందన్న కితాబులతో ఉప్పొంగి పోకుండా క్షేత్రస్థాయి పరిశీలనలతో ప్రజల సమస్యలను పరిష్కరించే సత్తా చూపాల్సిన బాధ్యత పాలకులదే. అప్పుడే మన మనుగడకు అర్థం ఉంటుంది. మన దేశంలో స్టార్టప్ కంపెనీలు మంచి విజయం సాధిస్తున్నా.. యూనికార్న్ కంపెనీల సంఖ్య నానాటికీ పెరుగుతున్నా..ఉపాధి, ఉద్యోగ రంగాల్లో దారుణ పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఇది దేశాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద సమస్యగా చూడాలి. మన ఆర్థిక వ్యవస్థ బలపడడానికి స్టార్టప్ కంపెనీలు దోహద పడుతున్నాయని చెప్పుకుంటున్నా..ఉద్యోగ కల్పన మాత్రం కానరావడం లేదు. మనం సాధిస్తున్న అభివృద్ధి ఖచ్చింతంగా పేదలకు చేరాలి. అప్పుడే మనం అభివృద్ధి సాధించినట్లు చెప్పుకోవాలి. దీర్ఘకాలంలో ఉపయోగపడేలా ఆర్థిక సంస్కరణలు చేపట్టాలి. విధాన నిర్ణయాలు అమలు చేయాలి. ఆర్థిక విజయం ప్రజల జీవితాలను సులభతరం చేసేలా ఉండాలి. దేశాన్ని,రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే నేతల్లో చిత్తశుద్ధి కావాలి. నాయకుల్లో పరివర్తన రావాలి. గంభీరమైన ఉపన్యాసాలు కాకుండా చిత్తశుద్ధితో పనిచేసే సంకల్పం కావాలి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చగలిగేలా పనిచేస్తామన్న సంకల్పం రావాలి. ఇడి కేసులంటే వేధింపులుగా చూపుతూ తమ డొల్లతనాన్ని చాటుకుంటున్నారు. విచారణలను రాజకీయ కక్షలుగా చూపుతున్నారు. నీతులు వల్లించే నేతలంతా అవినీతికి కొమ్ముకాస్తున్నారు. ఆకలి, దరిద్రం, మందుల కొరత, ఆహార ధాన్యాల ధరలు,

ప్రజలను పట్టిపీడిస్తున్నా..పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా రాజకీయాలు నడుపుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలోని అసలైన శక్తిసామర్థ్యాలను గుర్తించడంలో ప్రపంచానికి భారత్ తోడ్పాటును అందించి సత్తా చాటుతున్న వేళ దేశంలో ఉన్న సమస్యలను గుర్తించాలి. అణగారిన వర్గాలు, పేదలు, అవసరాల్లో ఉన్నవారి పట్ల దయార్ధ్ర హృదయంతో ముందుకు సాగాల్సి ఉంది. ఈ దేశ సంపద ఏ కొందరిదో కాకుండా..అందరిదీ అన్న సంకల్పం చాటాలి. ఆర్థిక సంస్కరణలతోపాటు వినూత్న ప్రజా సంక్షేమ పథకాలతో దేశం ముందడుగు వేస్తోందని చెప్పుకుంటున్న పాలకుల అవి ఏ మేరకు ప్రజలకు మేలు చేస్తున్నాయో విశ్లేషంచుకోవాల్సి ఉంది. సమున్నతంగా ఎదుగుతున్న నూతన భారత్‌ను ప్రపంచం కీర్తిస్తోంది. దీనిని కాదనలేం. కానీ ఇదే సందర్భంలో దేశాన్ని పట్టి పీడుస్తున్న అనేకానేక సమస్యలపై పోరాటంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. పేదరికం, నిరక్షరాస్యత తాండవిస్తున్నది. దేశ భద్రత, ప్రగతి, సౌభాగ్యం కోసం ప్రజలు సర్వశక్తులూ ధారపోస్తున్నారు. అయితే ప్రాంతీయ అసమానతలను తగ్గించడంతోపాటు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పాలకులు తీసుకుంటున్న చర్యలు అంతగా ప్రతిఫలించడం లేదు. పెరిగిన ధరలు సామాన్యులను, మధ్యతరగతి ప్రజలను సొంతింటి కలకు దూరం చేస్తోంది.మనం స్వేచ్ఛగా జీవించేందుకు ఎంతోమంది మహనీయులు ఎన్నో త్యాగాలు చేశారు. వారిని స్మరించుకోవాల్సిన సందర్భం ఇది.

వారి త్యాగాలను కేవలం కొందరే అనుభవిం చడం అభివృద్ధి కాదు. ముఖ్యంగా మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నా..వారికి రక్షణ లేకుండా పోయింది. నిర్భయంగా వారు బజారులో తిరిగే పరిస్థితి లేదు. ఈ సమస్యలను ఆకళింపు చేసుకుని విధానాలు రూపొందించి చిత్తశుద్ధితో అమలు చేస్తూ పోతేనే మనం సమగ్రాభివృద్ధి సాధించగలం. మన భారత ప్రజాస్వామ్యం పరిఢవిల్లగలదు. అందుకు నేతలు గుండెలమీద చేయివేసుకుని ఆలోచన చేయాలి.